


# మనం



తూర్పు, పశ్చిమ, కృష్ణాజిల్లాలు

శుక్రవారం 11 అక్టోబర్ 2024

4 పేజీలు




- ప్రజలకు మంచి చేయాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం వంటనూనెల ధరల నియంత్రణకు చర్యలు చేపట్టింది.
- రాష్ట్రంలో వంటనూనె అమ్మకములో వ్యత్యాసం లేకుండా ఒకే ధరకు అమ్మకం జరపాలని నిర్ణయం
- ఈనెల 11వ తేదీ నుంచి లీటర్ (850 గ్రాములు) పామాయిల్ ధర 110 రూపాయలు... రేషన్ కార్డు ఆధారంగా వినియోగదారుడికి మూడు ప్యాకెట్లు.. అదేవిధంగా సన్ ఫ్లవర్ లీటర్( 910 గ్రాములు) రేషన్ కార్డ్ ఆధారంగా ఒక ప్యాకెట్ చొప్పున ఈ నెల ఆఖరి వరకు విక్రయించేలా చర్యలు

# వంట నూనె ధరల నియంత్రణకు చర్యలు

- పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ అక్టోబర్ 10 మనం న్యూస్ :** సివిల్స్ సప్లయిస్ భవన్ నందు వంట నూనె సప్లయర్స్, డిస్ట్రిబ్యూటర్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ మెంబర్స్ మరియు వర్తకులతో మంత్రి నాదెండ్ల మనోహర్ సమావేశం సమావేశంలో అంతర్జాతీయ మార్కెట్ ఆధారంగా ధరల నియంత్రణ... వర్తకుల సమస్యలపై చర్చించడం జరిగింది. అదే విధంగా ఇండోనేషియా మలేషియా ఉక్రెయిన్ తదితర దేశాల నుంచి దిగుమతులు తగ్గడం, సోయా ఎంఆర్పి ధర పెరగడం, వంట నూనె మీద డ్యూటీ టాక్స్ పెరగడం... సప్లై తక్కువగా ఉండడం, ప్యాకింగ్ చార్జీలు పెరగడం వంటి అంశాలపై చర్చించడం జరిగింది.. సమావేశంలో సివిల్ సప్లై కమిషనర్ వీర పాండ్యన్ ఐఏఎస్, సివిల్ సప్లై ఎండి మనజీర్ జిలాని ఐఏఎస్, సివిల్ సప్లైస్ అధికారులు. మరియు చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు మరియు వర్తకులు తదితరులు ఉన్నారు.

## చిరు వ్యాపారస్తులకి ఎంపి కేశినేని శివనాథ్

# తోపుడు బండ్లు అందజేత





**విజయవాడ, అక్టోబర్ 10 మనం న్యూస్ :** పశ్చిమ నియోజకవర్గంలో చిరు వ్యాపారం చేసుకునేందుకు ఇబ్బంది పడుతున్న ఇద్దరు చిరు వ్యాపారులకి గురువారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ తోపుడు బండ్ల అందజేశారు. 54వ డివిజన్ వించిపేటలో నివసించే ఎమ్.తిరుపతమ్మ, 51వ డివిజన్ శ్రీనివాసమహల్ సెంటర్‌కి చెందిన మావూరి వెంకట్రావు లకు కూరగాయల వ్యాపారం చేసుకునేందుకు ఈ తోపుడు బండ్లను ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు సొలంకి రాజు సహకారంతో ఎంపి కేశినేని శివనాథ్ లబ్ధిదారులకి అందించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు..పేద వారికి సాయం చేయటంలో టిడిపి ముందుంటుందన్నారు. తోపుడు బండ్లు అందుకున్న ఆ ఇద్దరు ఎంపి కేశినేని శివనాథ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొగంటి రామారావు, గన్నే నారాయణ ప్రసాద్ (అన్న), మాజీ కార్పొరేటర్ ఎరుబోతు రమణ, యేర్నేని వేదవ్యాస్, మాదిగాని గురునాథం, పొన్నం రవి, ఆళ్ల మోహన్ రావు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రుణాలు రెండు సంవత్సరాల వరకు

# రీ షెడ్యూల్ చేసుకునే అవకాశం

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం, అక్టోబర్ 10, మనం బ్యూరో :** పశ్చిమగోదావరి జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, సంభవించిన వరదలకు పంటలు దెబ్బతిన్న రైతులు వారు తీసుకున్న పంట రుణాలు రెండు సంవత్సరాల వరకు రీ షెడ్యూల్ చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.జ రైతులు తీసుకున్న పంట రుణాలు తిరిగి చెల్లింపు మారిటోరియం (తాత్కాలిక నిషేధం)తో కలిపి రెండు సంవత్సరాల వరకు పొడిగింపు చేసుకునే అవకాశం ఉందని కలెక్టర్ వివరించారు. ఈ విధంగా చేసుకుంటే రైతుల నుండి అదనంగా ఎలాంటి జరిమానా వడ్డీ వసూలు చేయడం జరగదన్నారు. ఈ సౌకర్యం వర్తించాలంటే సంబంధిత పంట రుణము చెల్లించే గడువు దాటిపోయి ఉండకూడదన్నారు. కావున జిల్లాలో పంట రుణాలు తీసుకున్న రైతులు వారికి సంబంధించిన బ్యాంకులను సంప్రదించి వారి పంట రుణాలను రీ షెడ్యూల్ చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. అలాగే బ్యాంకర్లు కూడా వారిని సంప్రదించిన రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలిగించకుండా అన్ని విధాల సహకారం అందించి వారి పంట రుణాలు రీ షెడ్యూల్ అయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు.

మంత్రి కందుల దుర్గేష్‌కు ఆహ్వాన పత్రిక అందజేసిన ఎండీ అభిషిక్త్ కిషోర్

టూరిజం శాఖ ఆధ్వర్యంలో విజయవాడ పున్నమి ఘాట్ సమీపంలోని బబ్బూరి గ్రౌండ్‌లో ఈనెల 11,12,13 తేదీల్లో నారీశక్తి ఉత్సవం

అధ్యాత్మికతను స్ఫురించేలా, మహిళా సాధికారతను చాటేలా 3 రోజుల పాటు వివిధ కార్యక్రమాలు

దసరా శరన్నవరాత్రులు పురస్కరించుకొని వివిధ రంగాల్లో ప్రతిభాపాటవాలు కనబర్చిన మహిళలకు పురస్కారాల ప్రదానం



# నారీశక్తి ఉత్సవంకు మంత్రి కందులకు ఆహ్వానం

**విజయవాడ, అక్టోబర్ 10 మనం న్యూస్ :** దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకొని రాష్ట్ర టూరిజం శాఖ ఆధ్వర్యంలో విజయవాడ పున్నమి ఘాట్ సమీపంలోని బబ్బూరి గ్రౌండ్ లో ఈనెల 11,12,13 తేదీల్లో "నారీ శక్తి ఉత్సవం" ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో హాజరుకావాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ కు టూరిజం ఎండీ ఎం.అభిషిక్త్ కిషోర్ ఆహ్వానం పలికారు. ఈ మేరకు గురువారం ఉదయం సెక్రటేరియట్ రెండవ బ్లాక్ లోని మంత్రి కందుల దుర్గేష్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. మహిళా సాధికారతను చాటి చెప్పేలా నిర్వహించే నారీ శక్తి ఉత్సవం కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను ఎండీ అభిషిక్త్ కిషోర్ మంత్రి దుర్గేష్ కు అందజేశారు. నారీ శక్తి ఉత్సవంలో భాగంగా వివిధ రంగాల్లో ప్రతిభా పాటవాలు కనబర్చిన శక్తివంతమైన మహిళలను సన్మానించడం జరుగుతుందని, మహిళా మణులకు విశిష్ట పురస్కారాలు అందజేస్తున్నామని ఈ సందర్భంగా అభిషిక్త్ కిషోర్ మంత్రికి వివరించారు. అదే విధంగా మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో వక్తల ప్రసంగాలతో పాటు కృష్ణా నది ఒడ్డున ఆహ్లాదరకరమైన వాతావరణంలో నవదుర్గలు ప్రతిబింబించేలా మహా హారతి, (మిగతా 2లో..

## నారీశక్తి ఉత్సవం"కు మంత్రి కందులకు ఆహ్వానం

(మొదటిపేజీ తరువాయి)

వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద నృత్యాలు, కోలాటం, డప్పు, తప్పెట గుళ్ళు, తెలంగాణ బోనాలు వంటి కళా ప్రదర్శనలు, హస్తకళా ప్రదర్శనలతో పాటు జాతీయ అంతర్జాతీయ రుచులతో ఫుడ్ ఫెస్టివల్, బొమ్మల కొలువు, దసరా ఉత్సవాల చరిత్ర, అధ్యాత్మికత ఉట్టిపడేలా కనకదుర్గ అమ్మవారి చరిత్రను వివరించేలా డ్రోన్ షో తదితర కార్యక్రమాలుంటాయని మంత్రికి వివరించారు. కార్యక్రమంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సతీమణులు, మహిళా మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు, న్యాయమూర్తుల సతీమణులు తదితరులు పాల్గొంటారని ఎండీ అభిషిక్త్ కిషోర్ మంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొని తమ అమూల్యమైన సందేశాన్ని వినిపించాలని కోరారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు.

# వరద బాధితులకు తక్షణమే పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించాలి

**జగ్గయ్యపేట వైయస్సార్ కాంగ్రెస్ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు**




**జగ్గయ్యపేట, అక్టోబర్ 10 మనం న్యూస్ :** వరదల్లో నష్టపోయిన బాధ్యతలనుంచి సక్రమంగా లెక్కలను తీసుకొని అందరికీ తక్షణం నష్టపరిహారం అందించాలని జగ్గయ్యపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం వరద బాధితులకు ఎన్యుమరేషన్ సక్రమంగా చేయకపోవడం వల్ల భాదితులకు అందరికి నష్ట పరిహారం అందకపోవడాన్ని నిరసిస్తూ బాధితుల పక్షాన గురువారంవిజయవాడ, గాంధీ నగర్ ధర్నా చౌక్ నందు ఎన్టీఆర్ జిల్లా వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ ఆధ్వర్యంలో ఒక్క రోజు నిరాహారదీక్ష కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ఇప్పటికైనా ఈ ప్రభుత్వం బాధ్యతులకు ఎన్యుమరేషన్ సక్రమంగా జరిపి వారికి సహాయం అందించాలని,బాధితుల కష్టాల్లోనూ అవకాశాలు వెతుక్కోవడంలో నారా చంద్రబాబు నాయుడు ఆలిండియా టాపర్ అని అన్నారు.వరదల్లో మునిగిన జనాలకు ఒక్కో పులిహోరా ప్యాకెట్ కి రూ.367 చొప్పున బిల్లు రాసేసుకున్నారనీ,జనాలకు పస్తులు... తెలుగుదేశం పార్టీ నాయకులకు పరమాన్నాలు అని ఎద్దేవా చేశారు. బుడమేరు వరద సహాయక చర్యల్లో భాగంగా చేపట్టిన పనుల్లో అవినీతి జరిగిందని,అందులో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం ప్రజలకు సహాయం చేయకుండానే చేసినట్లుగా చెప్పి రూ.534 కోట్లు మింగేసిందని అన్నారు, పోస్టులు పెట్టడం తప్పని చెబుతున్నారు,అలా పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అంటున్నారనీ, ప్రభుత్వం విడుదల చేసిన లెక్కలనే ప్రతిపక్షం పోస్ట్ చేస్తోందని అన్నారు. అవినీతి జరిగిందని ప్రతిపక్షం గా చెబుతున్నాం,మరి ఎలాంటి అవినీతి జరగలేదని రుజువు చేయగలరా అని ప్రశ్నించారు. వైయస్ జగన్ గారి హయాంలో వరద నుంచి రక్షణ కోసం రిటైనింగ్ వాల్ నిర్మించి కృష్ణలంకను ముంపునుంచి కాపాడారు.అందుకే అధికారులు ఆ ప్రాంతాల విషయంలో రిలాక్స్గా ఉన్నారు అని అండగా ఉండే విధంగా ప్రజలకి అండగా వైఎస్ఆర్సిపి ఉంది, కేవలం ప్రచారాల ఆర్భాటాలు చేయడం తప్ప తెలుగుదేశం చేసింది ఏమీ లేదనీ అన్నారు. వరద బాధితులకు చివర వ్యక్తి వరకు సహాయం అందే వరకు వైఎస్ఆర్సిపి పోరాడుతూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గం నుంచి పెనుగంచిప్రోలు ఎంపీపీ మార్కపుడి గాంధీ, జగ్గయ్యపేట మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటూరీ చిన్న, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన మాజీడైరెక్టర్ నంబూరి రవి, రాష్ట్ర మాజీ మైనింగ్ డైరెక్టర్ బత్తుల రామారావు, సుబ్బాయిగూడెం సర్పంచ్ పాపినేని వెంకటేశ్వరరావు,రాష్ట్ర ఎస్టీ సేల్ ఉపాధ్యక్షులు బద్దు నాయక్, జిల్లా పార్టీలోనే వివిధ అనుబంధ సంఘాల నాయకులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు ఎంపీటీసీలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు నందిగామలో జనసేన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**ప్రారంభించనున్న జనసేన రాష్ట్ర నేత సామినేని ఉదయభాను**




**నందిగామ, అక్టోబర్ 10 మనం న్యూస్ :** నందిగామ పట్టణంలోని క్లాత్ మర్చంట్ హల్ నందు శుక్రవారం ఉదయం 9గంలకు నందిగామ జనసేన పార్టీ అధ్యరంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు నందిగామ జనసేన పార్టీ నేతలు చెప్పారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిలుగా మాజీ ప్రభుత్వ విప్, జనసేన నాయకులు సామినేని ఉదయభాను పాల్గొని శిబిరాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. దీనికి సంబదించిన వాల్ పోస్టర్ను గురువారం జగ్గయ్యపేటలోని ఉదయభాను నివాసంలో స్థానిక పార్టీ నేతలతో కలసి పోస్టర్లనుఆయన ఆవిష్కరించారు. ఈ సంధ్బంగా ఉదయభాను మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరం లో యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రాణదాతలుగా నిలవాలని కోరారు. అలాగే తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల సహాయార్థం ఈ విధంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చెయ్యడం అభినందనీయం అన్నారు. రానున్న రోజుల్లో జనసేన ఆధ్వర్యంలో మరెన్నో మంచి కార్యక్రమాలు చెయ్యాలని సూచించారు. అనంతరం నందిగామ జనసేన నేతలు మాట్లాడుతూ సెప్టెంబర్ 2వ తేదిన పవన్ కళ్యాణ్ గారి జన్మదినం పురస్కరించుకొని ఏర్పాటు చెయ్యవలసిన ఈ రక్తదాన శిబిరం వరదలు కారణంగా వాయిదా వేయడం జరిగిందన్నారు. రేపు నందిగామ పట్టణం క్లాత్ మర్చంట్ హాల్ నందు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీర మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు సాదుపాటి రాజు, కాశీ కిషోర్, యువజన విభాగం ఆవాల భవాని ప్రసాద్, నందిగామ జనసేన నాయకులు పప్పుల భరత్ సాయి, పురం శెట్టి నాగేంద్ర, టీం పవన్ ఆర్మీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వక కలయిక





**కైకలూరు, అక్టోబర్ 10 మనం న్యూస్ :** ఇటీవల రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరిన మాజీ ఎంపీ బీద మస్తానరావు కైకలూరు ఎమ్మెల్యే మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ను గురువారం ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వీరు మధ్య ప్రస్తుత రాజకీయ పరిణామాలపై చర్చ కొనసాగింది. తొలుత మస్తాన్ రావు కైకలూరు మండలం వరాహపట్నం లోని ఎమ్మెల్యే నివాసానికి వచ్చారు. అనంతరం బీద మస్తాన్ రావు గ్రామంలో ఎంతో మహిమాన్వితమైన శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు ఒ నర్చారు. ఈ సమావేశంలో ఎన్డీఏ నాయకులు పలువురు. పాల్గొన్నారు.

## తాటిపర్తిలో మంగళ గౌరీగా అపర్ణాదేవి దర్శనం



**గొల్లప్రోలు, అక్టోబర్ 10 మనం న్యూస్ :** గొల్లప్రోలు మండలంతాటిపర్తి శ్రీఅపర్ణాదేవి ఆలయంలో శరన్నవరాత్రుల మహోత్సవాలలో భాగంగా 8.రోజునబ్రహ్మశ్రీఆకొండిప్రభాకర్ శాస్త్రి చేతుల మీదుగా శ్రీ అపర్ణా అమ్మవారిని మంగళ గౌరీ అమ్మవారిగా రుద్రాక్షలతో అలంకరించారు. అనంతరం ఆలయ గర్భగుడిలో వేదమంత్రాలతో ప్రత్యేక కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు. ఆలయకమిటీ చైర్మన్ కుంపట్లవీర సత్యనారాయణ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు పెద్దలు పెత్తందారులు సుదీర్ఘ ప్రాంతాల నుండి విచ్చేసినభక్తుల కు ప్రత్యేక దర్శనం కల్పించారు అలాగే ఉచిత భోజనం వసతి సౌకర్యాలు కమిటీ సభ్యులు పెద్దలు కల్పించారు గురువారం అష్టమి కావడంతో మంగళ గౌరీ అమ్మవారిని దర్శించుకునేందుకు విశేష భక్తజనం ఆలయం వద్ద బారులుతీరారు తెల్లవారుజాము నుండి మంగళ గౌరీ అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు దైవజ్ఞులు బ్రహ్మశ్రీ ఆకొండి ప్రభాకర్ శాస్త్రి తీర్థ ప్రసాదాలు అందించారు భక్తులు సౌకర్యార్థం జనసేనపార్టీకార్యకర్తలు స్థానిక నాయకులు ప్రజలు మంగళ గౌరీ మాతగా దర్శనమిత్తున్న శ్రీ అపర్ణాదేవి అమ్మవారిని దర్శించుకుని భక్తజనం తరించారు.

## పేదవారికి భీమా సౌకర్యం లేకుండా చేయడం దురదృష్టకరం

- ఎల్ఐసి లియాఫి సంఘ అధ్యక్షుడు గుబ్బల విజయ భాస్కర్ రావు



**పాలకొల్లు, అక్టోబర్ 10, మనం ప్రతినిధి :** పేద ప్రజలకు తక్కువ స్థాయిలో లక్ష రూపాయలు బీమా సౌకర్యం తొలగించి, రెండు లక్షలకు పెంచడం దురదృష్టకరమని లియోఫీ బీమా ఏజెంట్ల సంఘ పాలకొల్లు అధ్యక్షుడు గుబ్బల విజయభాస్కర్ రావు అన్నారు. నూతన పాలసీ విధానం నిరసిస్తూ పాలకొల్లు ఎల్ఐసి కార్యాలయం వద్ద లియోఫీ ఏజెంట్లు సంఘం ప్రతినిధులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడారు. భారతదేశానికి వేల కోట్ల రూపాయలు ఆదాయం తెచ్చిపెట్టే ఏజెంట్లు వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి ఏజంట్ల కమిషన్ తగ్గించడం పట్ల కార్యదర్శి పి సర్వేశ్వరరావు, కోశాధికారి కోటి మనోహర్ నిరసన తెలుపుతూ నినాదాలు చేశారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ రఘుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చేగుండు రంగారావు, నాలంబాపిరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చండీయాగం నిర్వహించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు



**జగ్గంపేట, అక్టోబర్ 10 మనం న్యూస్ :** జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో జ్యోతుల నెహ్రూ స్వగృహం నందు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు చండీయాగం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చైర్మన్ జగ్గంపేట కో-ఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షురాలు జ్యోతుల మణి దంపతులు హాజరయ్యారు. భవాని భక్తులకు బిక్ష ఏర్పాటు చేసి తాంబూలం అందించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ దంపతులు మాట్లాడుతూ దేవీ నవరాత్రులు ఎనిమిదవ రోజు పురస్కరించుకుని గురువారం అమ్మవారు కనకదుర్గ అమ్మవారి రూపంలో దర్శనం ఇవ్వడం జరుగుతుందని జిల్లాలోని నియోజకవర్గంలోని ప్రజలకు, రైతులకు, అన్ని వర్గాల వారికి ఆ దుర్గాదేవి కటాక్షం లభించాలని ఆ అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టేనని అందరికీ మంచి జరగాలని ఈ చండీయాగం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, కోర్పు సాయి తేజ, కందుల చిట్టిబాబు, తోట రవి, తోట గాంధీ, వీరం రెడ్డి కాశిబాబు, జీను మణి బాబు, అడబాల వెంకటేశ్వరరావు, జాస్తి వసంత్, చదరం చంటిబాబు, పాఠం శెట్టి రవి, బస్వా వీరబాబు, నీలం శ్రీను, రేఖ బుల్లి రాజు, పైడిపాల సూరిబాబు, అడబాల భాస్కరరావు, బొల్లం రెడ్డి రామకృష్ణ, కందుల బాబ్జి, వేములకొండ జోగారావు, బొజ్జపు శ్రీను, అధిక సంఖ్యలో భవానీలు భక్తులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# త్వరలో భారతదేశంలోకి గెలాక్సీ ఏ16 5జీ

**గాంధీనగర్, అక్టోబర్ 10 మనం న్యూస్ :** భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్, త్వరలో తమ గెలాక్సీ ఏ16 5జి స్మార్ట్‌ఫోన్‌ను భారతదేశంలో విడుదల చేయబోతున్నట్లు వెల్లడించింది. గెలాక్సీ ఏ16 5జి;ఆరు తరాల ఓఎస్ అప్‌గ్రేడ్‌లు, ఆరు సంవత్సరాల భద్రతా నవీకరణలను అందించడం ద్వారా మధ్య శ్రేణి స్మార్ట్‌ఫోన్‌లలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. సామ్‌సంగ్ గెలాక్సీ ఏ16 5జి వినియోగదారులకు అసాధారణమైన విలువను అందిస్తూనే ఈ విభాగాన్ని పునర్నిర్వచించే ఫీచర్లను సైతం అందిస్తుంది.

# ప్రజారోగ్యానికి హానికలిగించే వ్యర్థాలు రవాణా చేసే వారిపై కఠిన చర్యలు

## ఎస్.ఐ కట్టా శారదాసతీష్



**హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 10 మనం న్యూస్ :** నీలి విప్లవం వచ్చిన తర్వాత కొల్లేటి పరివాహక ప్రాంతమైన లంక గ్రామాల లోనూ మరియు గుడిపాడు తదితర గ్రామాలలో కొంతమంది దురాశ పరులు చేపల చెరువులకు వ్యర్థాలను ఆహారంగా వేస్తూ ఇటు పర్యావరణానికి అటు ప్రజల యొక్క ఆరోగ్యానికి హాని కలిగించే వారిపై జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ ఆదేశాలపై వ్యర్థాలను రవాణా చేసే వ్యక్తులను వారి యొక్క ఆటలకు పెదపాడు ఎస్ఐ కట్టా శారదా సతీష్ అడ్డుకట్ట వేశారు. గురువారం రాబడిన సమాచారం మేరకు వారి యొక్క సిబ్బందితో గుడిపాడు గ్రామంలో తనిఖీలు నిర్వహించగా ట్రాక్టర్‌లో చికెన్ వ్యర్థాలను చాపల చెరువులకు సరఫరా చేస్తున్నటువంటి ట్రాక్టర్లను అదుపులోనికి తీసుకుని డ్రైవర్లు, చేపల చెరువుల యజమానులపై చర్యలు తీసుకొని ఎస్సై కట్టా శారదా సతీష్ కేసులు నమోదు చేశారు.

# ఈనెల 15న హ్యుందయ్ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ ప్రారంభం

**గాంధీనగర్, అక్టోబర్ 10 మనం న్యూస్ :** ఈనెల 15న హ్యుందయ్ మోటర్ ఇండియా (కంపెనీ) తమ షేర్ల ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్‌ను ప్రారంభించనుంది. యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ తేదీ దానికి ఒక పని రోజు ముందున, 14వ తేదీన ఉంటుంది. బిడ్, ఆఫర్ ముగింపు ఈనెల 17న ఉంటుంది. క్రిసిల్ నివేదిక ప్రకారం సీవై2023లో ప్యాసింజర్ వాహనాల అమ్మకాలపరంగా ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఓఈఎంగా ఉన్న హ్యుందయ్ మోటర్ గ్రూప్‌లో హ్యుందయ్ మోటర్ ఇండియా లిమిటెడ్ భాగంగా ఉంది. ఐపీవోకి సంబంధించి ఒక్కో షేరుకు ధర శ్రేణి రూ. 1,865 నుంచి రూ. 1,960 వరకు ఉంటుంది. కనీసం ఏడు ఈక్విటీ షేర్లకు, ఆ తర్వాత ఏడు ఈక్విటీ షేర్ల గుణిజాల్లో బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. కంపెనీ యొక్క షేర్లు బీఎస్ఈ లిమిటెడ్ (బీఎస్ఈ), నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఈ) స్టాక్ ఎక్స్చేంజీల్లో లిస్ట్ చేయబడతాయి.

# భవానీ భక్తులకు హనుమాన్ జంక్షన్ పోలీసులు అల్పాహారం అన్నదానం






**హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 10 మనం న్యూస్ :** కృష్ణాజిల్లా ఎస్పీ రెడ్డి గంగాధరరావు ఉత్తర్వుల మేరకు గన్నవరం డిఎస్పి సిహెచ్ శ్రీనివాస రావు పర్యవేక్షణలో హనుమాన్ జంక్షన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.వి.వి. ఎన్ సత్యనారాయణ మరియు హనుమాన్ జంక్షన్ ఎస్సై ఎ.డి.యల్ జనార్ధన్ ఆధ్వర్యంలో విజయవాడ భవానీ దీక్ష విరమణకు వెళుతున్న భక్తులకు హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అన్న వితరణ చేశారు.

# స్టార్టప్ ఇండియా డిపిఐఐటితో అమెజాన్ ఇండియా భాగస్వామ్యం

**గాంధీనగర్, అక్టోబర్ 10 మనం న్యూస్ :** ఈ-కామర్స్ ద్వారా తమ వ్యాపారాలను నిర్మించడానికి, వృద్ధి చేసుకోవడానికి స్టార్టప్‌లకు సాధికారత కల్పించే లక్ష్యంతో బహుళ కార్యక్రమాలను నిర్వహించటానికి డిపార్ట్మెంట్ ఫర్ ప్రొమోషన్ అఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డిపిఐఐటి) ఆధ్వర్యంలో స్టార్టప్ ఇండియాతో కలిసి పని చేయనున్నట్లు అమెజాన్ ఇండియా ప్రకటించింది.;స్టార్టప్ ఇండియా;పోర్టల్‌లోని ప్రత్యేక పేజీ ద్వారా అమెజాన్ ఇండియా యొక్క మార్కెట్‌ప్లేస్‌లో నమోదు చేసుకోవడం ద్వారా అర్హత కలిగిన స్టార్టప్‌లు ఈ-కామర్స్‌లో అవకాశాలను పొందేందుకు వీలుగా అమెజాన్ స్టార్టప్;ఇండియాతో సహకరిస్తుంది. అమెజాన్ నాయకుల నుండి మార్గదర్శకత్వం, గో టు మార్కెట్ మద్దతు, లాజిస్టిక్స్ మార్గదర్శకత్వం సైతం అందించనుంది.;ఇంకా,;తన సహేలీ ప్రోగ్రామ్ ద్వారా ఈ-కామర్స్‌లో మహిళా పారిశ్రామికవేత్తలకు సాధికారత కల్పించడానికి స్టార్టప్ ఇండియాతో భాగస్వామి అవుతుంది.

# జగద్గురు శంకరాచార్య శ్రీ అవి ముక్తేశ్వరానంద సరస్వతీ స్వామికి అపూర్వ స్వాగతం

## వేద పండితులు ప్రముఖులతో కలసి స్వాగతం పలికిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్





**జగ్గయ్యపేట, అక్టోబర్ అది మనం న్యూస్ :** గో సంరక్షణ ఆందోళన అనే కార్యక్రమం తో దేశవ్యాప్తంగా పర్యటన చేస్తు ఆ పర్యటనలో భాగంగా గురువారంజగ్గయ్యపేట నగరానికి విచ్చేసిన బద్రీనాథ్ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ పరమ పూజ్య జగద్గురు శంకరాచార్య అవిముక్తేశ్వరానంద సరస్వతి స్వామివారికి జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ ఆధ్వర్యంలో పేద పండితులు పుర ప్రముఖులు అపూర్వ స్వాగతం పలికారు.

తెలంగాణ రాష్ట్ర పర్యటన పూర్తిచేసుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ని కలవడానికి వెళ్తూ న్న స్వామి వారినిమార్గం మధ్యలో జగ్గయ్యపేట పరిధిలోని జాతీయ రహదారిపై ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ ఆధ్వర్యంలో వే ద పండితులు ప్రముఖులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామీజీజగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరాం తాతయ్య ని ఆశీర్వదించి గో సంరక్షణ కోసం చర్యలు తీసుకోవాలని గో సంరక్షణ ప్రతి ఒక్క హిందూ బాధ్యతగా భావించాలని స్వామీజీ అన్నారు. గోవులు సుభిక్షంగా ఉంటేనే సనాతన ధర్మం నిలబడగలదని అన్నారు.గోవులను రక్షించాలని వాటిని జాతీయ సంపదగా గుర్తించాలని గోవులకు హాని చేసే వారిని శిక్షించాలని స్వామీజీ ఉత్తరాఖండ్ జ్యోతిర్మట్ నుంచి యాత్రను సాగిస్తున్నారు. స్వామి వారి యాత్ర వివిధ రాష్ట్రాల మీదుగా సాగి గురువారం ఆంధ్రప్రదేశ్లో ప్రవేశించింది. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, జగ్గయ్యపేట పురోహితులు పిల్లలమర్రి నాగకృష్ణ శర్మ తదితర పండితులు పట్టణ ప్రముఖులు పెద్దలు పెద్ద సంఖ్యలో గో సంరక్షణ ప్రేమికులుపాల్గొన్నారు.

# మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట, అక్టోబర్ 10 మనం న్యూస్ :** జగ్గయ్యపేట పట్టణంలోని అద్దాల బజారులో ఉన్న వెండి మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో మాజీ ప్రభుత్వ విప్ జనసేన నేత సామినేని ఉదయభాను ప్రత్యేక పూజలను నిర్వహించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం దుర్గాష్టమి ని పురస్కరించుకొని వెండి మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో అమ్మవారిని సామినేని ఉదయభాను దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ అత్తలూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పరాంకుశం రామకృష్ణమాచార్యులు ఆలయ సాంప్ర దాయ ప్రకారం స్వాగతం పలికి ప్రత్యేక పూజలు అనంతరం వేద ఆశీర్వచనాలను అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు నేతలు పాల్గొన్నారు.

# ఇవ్వడం ద్వారానే నిజమైన ఆనందం




**పాలకొల్లు, అక్టోబర్ 10, మనం ప్రతినిధి :** ఎదుటివారికి ఓదార్పు, ఆనందం కలిగించే సాయం చేయడం ద్వారా మనకు ఎంతో మానసిక ఆనందం కలుగుతుందని వాకర్స్ క్లబ్, పాలకొల్లు అధ్యక్షుడు తటవర్తి సుధాకర రావు అన్నారు. గురువారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గుండె మరియు మెదడు కు సంబంధించిన వ్యాధులతో బాధపడుతున్న పాలకొల్లు పట్టణానికి చెందిన ఇద్దరు పేద రోగులు కుంపట్ల శ్రీనివాస్ మరియు వై. కరుణ లకు 12 వేల రూపాయల విలువైన మందులను పాలకొల్లు ప్రియాంక టవర్స్ వద్ద క్లబ్ తరపున అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, ఉపాధ్యక్షుడు మానెం బసవరాజు , జవ్వాజి కళ్యాణ్, శీరం ఆనంద కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దంత వైద్యుల దినోత్సవం సందర్భంగా సెన్సోడైన్ డిజిటల్ ప్రచారం

**గాంధీనగర్, అక్టోబర్ 10 మనం న్యూస్ :** ప్రముఖ ఓరల్ కేర్ బ్రాండ్ సెన్సోడైన్, ఏఐ శక్తిని ఉపయోగించి దేశవ్యాప్తంగా దంతవైద్యుల పర్సనలైజ్ వీడియోలను రూపొందించేందుకు ఒక వినూత్న డిజిటల్ ప్రచారాన్ని ప్రారంభించింది. ఆరోగ్యం, రోజువారీ అనుభవాలను వ్యక్తులకు ఆనందదాయకంగా మార్చడం ద్వారా నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో వారి పాత్రను హైలైట్ చేసింది. ఈ ఏఐ చొరవలో దంతవైద్యులను 'డాక్టర్స్ ఆఫ్ జాయ్'గా నిలిపే లక్ష్యంతో దంత వైద్యులతో 3800 పర్సనలైజ్ వీడియోలను రూపొందించనున్నారు. ఈ పర్సనలైజ్ వీడియోలు నోటి ఆరోగ్య సమస్యలతో ఎటువంటి అసౌకర్యం లేకుండా వ్యక్తులు ఆనంద క్షణాలను జీవించేలా చేయడం ద్వారా ఆనందాన్ని పంచడంలో దంతవైద్యుల పాత్రకు కృతజ్ఞతలు తెలియజేస్తాయి. మెట్రోలు, చిన్న నగరాలు, పట్టణాలను లక్ష్యంగా చేసుకుని 38 మిలియన్ల కన్నా ఎక్కువ మందిని చేరుకునేందుకు 800 కీ పిన్‌కోడ్‌లలో వ్యూహాత్మకంగా పంపిణీ చేయనున్నారు.

# ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా వరకుమార్ జన్మదిన వేడుకలు



**నందిగామ రూరల్, అక్టోబర్ 10 మనం న్యూస్ :** నందిగామ ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం నందిగామ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మార్కపూడి వర కుమార్ జన్మదిన వేడుకలు నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర కుమార్ కు నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శాలువతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి పార్టీ గెలుపుకి తోడ్పడిన ప్రతి ఒక్కరికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నందిగామ టౌన్ పార్టీ అధ్యక్షుడు ఏచూరి రాము, చందర్లపాడు మాజీ జెడ్పిటిసి సభ్యులు వాసిరెడ్డి ప్రసాద్, చందర్లపాడు మండల పార్టీ వైస్ ప్రెసిడెంట్ గుత్తికొండ రాంబాబు, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# రతన్ టాటా మృతితో దేశం ఒక గొప్ప పారిశ్రామిక దిగ్గజంను, గొప్ప మానవతావాదిని కోల్పోయింది

## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**జగ్గయ్యపేట, అక్టోబర్ 10 మనం న్యూస్ :** రతన్ టాటా మృతితో దేశం ఒక గొప్ప పారిశ్రామ్మక దిగ్గజమును గొప్ప మానవతా బాధిని కోల్పోయిందని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ నివాళులు అర్పించారు. రతన్ టాటా మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ పట్టణంలోని ఆయన నివాసంలో రతన్ టాటా చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ.పారిశ్రామిక దిగ్గజం, మానవతావాది రతన్ టాటా మరణం బాధాకరం అని ప్రపంచవ్యాప్తంగా భారతీయ కీర్తిని ఇనుమడింపజేసిన ముద్దుబిడ్డను కోల్పోయామన్నారు. వ్యాపారాలతో పాటు ఆధ్యాత్మిక, సామాజిక సేవల్లో తరించిన ధ్రువతార రాలిపోవడం దేశానికే తీరనిలోటు అని.టాటా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వారు ఎనలేని సేవలు అందించారనీ.విద్య,వైద్య,గ్రామీణాభివృద్ధి రంగాలలో టాటా ట్రస్ట్ ద్వారా విశిష్ట సేవలు అందించార న్నారు.రతన్ టాటా ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్ధిస్తూ,వారి మృతికి సంతాపం తెలియచేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, కౌన్సిలర్స్ కన్నెబోయిన రామలక్ష్మి,



సంగెపు బుజ్జిబాబు, పేరం సైదేశ్వర రావు, గొట్టే నాగరాజు, గింజుపల్లి వెంకట్రావు, నేతలు కర్ల జోజి, పూసల పుల్లారావు, గింజుపల్లి కృష్ణ, షేక్ మాబ్మియ, పితాని శ్రీనాథ్, షేక్ ఖాసిం, మేకల లక్ష్మణరావు, తూమాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశం



**కైకలూరు, అక్టోబర్ 10 మనం న్యూస్ :** వైస్సార్సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షులు, కైకలూరు మాజీ శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పి.గౌతమ్ రెడ్డి మరియు నాయకులు ఈ రోజు సాయంత్రం కైకలూరు రైల్వే స్టేషన్ రోడ్ నియోజకవర్గ వైస్సార్సీపీ పార్టీ కార్యాలయం నందు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కొరకు ఏర్పరిచిన అవగాహన సదస్సు కార్యక్రమమునకు ముఖ్య అతిథిలుగా పాల్గొని నాయకుల నుంచి వారి అమూల్యమైన సలహాలు సూచనలు తీసుకుని పట్టభద్రుల భద్రత కేవలం జగన్ తోనే సాధ్య పడుతుందని ఇచ్చిన మాటకు కట్టుబడి అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించారాని, ఈ యొక్క ఎమ్మెల్సీ ఎలక్షన్స్ తో పార్టీలో మరల కొత్త జోష్ నింపుదామని గౌతమ్ రెడ్డి తెలిపారు. మీ గ్రామాలలో గ్రాడ్యుయేషన్ అర్హత కలిగిన ప్రతిఒక్కరికి ఓటు నమోదు చేసుకునే విధంగా వారికి అవగాహన కల్పించి నమోదు చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు రామిశెట్టి సత్యనారాయణ, చందన ఉమామహేశ్వరరావు, వైసీపీ నాయకులు బివి రావు, రాష్ట్ర నాయకులు సయ్యపురాజు గుర్రాజు, కోమటి విష్ణు, మండల పార్టీ అధ్యక్షులు మొట్రూ ఏసుబాబు, తిరుమాని రమేష్, ఏఎంసి వైస్ చైర్మన్లు బత్తిన కిషోర్, ఉచ్చుల చిన రాజు, పాము రవి కుమార్, షేక్ రఫీ, కైకలూరు మండల కో ఆప్షన్ సభ్యులు శ్యాంసుందర్, కలిదిండి కో ఆప్షన్ సభ్యులు హఫీజ్, ఆటపాక ఎంపీటీసీ పట్టపు బాలమ్మ, పల్లెవాడ ఎంపీటీసీ సాదు కొండయ్య, చిన తాడినాడ సర్పంచ్ గండికోట యేసు బాబు, మూలలంక సర్పంచ్ మహాదేవ విజయబాబు, ఎంపీటీసీ బాలు, మాజీ పిఏసియస్ అధ్యక్షులు నామాని అన్నవరం, కైకలూరు మాజీ పిఏసియస్ అధ్యక్షులు పంజా రాంబాబు, వణుదుర్రు సర్పంచ్ చిన్నం సుగుణరావు, దేవపూడి మాజీ పిఏసియస్ అధ్యక్షులు కట్టా మహేష్, పెద్దిరెడ్డి వీరయ్య, లేళ్ళ ఆంజనేయులు, తలారి శివాజీ, గంటా కోటేశ్వరరావు, బొప్పన ప్రసాద్, పోకల గోపాల కృష్ణ, ప్రభు, ఉండ్రమట్ల యేసు, తోట మహేష్, అసాని ఖాన్, అబ్దుల్ మాలిక్, అమిన్, షాబుద్దీన్, సింగంశెట్టి రాము, ఘంటసాల సురేష్, సలాది నగేష్, సింగంశెట్టి రాము, తమ్మిశెట్టి కొండా, మండవల్లి కన్వీనర్ బంగా రాణి, కోరుకొల్లు మాజీ పిఏసియస్ అధ్యక్షులు అంకెం నరసయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు చన్నంశెట్టి సోమేశ్వరరావు, బొమ్మినంపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు గోరింకల గంగరాజు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేలేరు గ్రామంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించండి : వేములపల్లి

**హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 10 మనం న్యూస్ :** వేలేరు ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్లో 5 మెగా వాట్స్ పవర్ ట్రాన్స్ఫార్మర్ డామేజ్ అయిన సందర్భంగా దాని స్థానం లో కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం కోసం ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ నుంచి వివిధ హోదాలో ఉన్నటువంటి అధికారులు గురువారం వచ్చి పరిశీలించారు. డి ఇ టెక్నికల్ అండ్ కన్స్ట్రక్షన్, మచిలీపట్నం సుధాకర్ , హనుమాన్ జంక్షన్ ఏ డి.ఇ , బి. శ్రీనివాసరావు , ఎలక్ట్రికల్ ఏఈ–వీరవల్లి యు. మురళీకృష్ణ తో పాటు గ్రామంలో రైతులు అందరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర రైతు సమైక్య కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యవసాయ బోర్లు వద్ద ఒక స్తంభానికి ఒక స్తంభానికి మధ్య ఎక్కువ దూరం ఉండటం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని, విద్యుత్ సరఫరా కూడా అంతరాయం కలుగుతుందని సమావేశంలో తెలియచేశారు. అలాగే ట్రాన్స్ఫార్మర్ లో వైర్లు మరియు ఆయిల్ దొంగతనం జరిగినప్పుడు గత ప్రభుత్వంలో ఐదు నుంచి ఆరు నెలల కాలం కొత్త ట్రాన్స్ఫార్మర్ రావటానికి ఆలస్యం అయ్యేదని పంట నష్టం జరిగి%ళి%దన్నారు. రైతులకు మరల అటువంటి సమస్య జరగకుండా సాధ్యమైనంత త్వరలో 24 గంటల్లో ట్రాన్స్ఫార్మర్ ఇప్పించవలసిందిగా కోరారు.పోలీస్ వారు ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో చాలా ఆలస్యం అవుతుంది కనుక ఎఫ్ఐఆర్ లేనిదే మేము ట్రాన్స్ఫర్ ఇవ్వలేమని విద్యుత్ శాఖ వాళ్ళు ఆలస్యం చేసినందున, ఆ సమస్యని మరోసారి రాకుండా చూడాలని కోరారు. వ్యవసాయ బోర్లు వద్ద ఉన్నటువంటి కాపర్ ట్రాన్స్ఫారాలు ఈ గ్రామంలో ఇంకా సుమారుగా 15 చోట్ల ఉన్నాయని తెలిసింది. వాటిని పూర్తిగా మార్చేసి అల్యూమినియం ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తే ఈ దొంగతనాన్ని కొంతవరకు అరికట్టడానికి అవకాశం ఉంటుందని అన్నారు.

గత తెలుగుదేశం ప్రభుత్వంలో సబ్ స్టేషన్లో వాటి యొక్క సామర్థ్యాన్ని బట్టి రోలింగ్ స్టాక్ ట్రాన్స్ఫారాలు 5 నుంచి 10 ట్రాన్స్ఫార్మర్లు అదనంగా నిలువ ఉంచేవారు. ఇప్పుడు కూడా మంచినీటి బోర్లు వద్ద గానీ, మరి ఏదైనా అత్యవసరంగా కావాల్సి వచ్చినప్పుడు వెంటనే ట్రాన్స్ఫార్మర్ పాతది తీసేసి కేవలం ఒక పూటలోనే ట్రాన్స్ఫార్మర్ ఇచ్చే ఏర్పాటు చేయమని కోరారు. మెట్ట ప్రాంతం కనుక పూర్తిగా కరెంటు మీద ఆధారపడి వ్యవసాయం మరియు మంచి నీటి అవసరం ఉంది కాబట్టి మళ్లీ రోలింగ్ స్టాక్ ఏర్పాటు చేస్తే ఈ సమస్యని ఎదుర్కోవచ్చని తెలియజేశారు. అలాగే ఆర్డీఎస్ఎస్ స్కీమ్ అనేది ఇప్పుడు జరుగుతుంది కావున దాంట్లో జవహర్ నవోదయ స్కూలు వేలేరు చివరి ప్రాంతంలో ఉంది అట్లాగే బీ సెంటర్లో కొన్ని హౌసులు, పొలాల్లో ఉన్నాయి. అట్లాగే సౌత్ హరిజనవాడ– దళితవాడ ఏరియాలో కూడా ఈ స్కీం ఇంప్లిమెంట్ చేసి పురాతన కాలం నుంచి ఉన్నటువంటి ఐరన్ పోల్స్ మరియు విద్యుత్ తీగలు కూడా మార్చాలని కోరారు. అట్లాగే ప్రధానమైనటువంటి సమస్య హెచ్ వి డి ఎస్ (హై వోల్టేజ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం) అనేదాంట్లో ఎక్కడైతే వరి పొలాల



మధ్యలో ఉన్నటువంటి బోర్లకు ట్రాన్స్ఫారాలు మార్చుకోకుండా మిగిలిపోయినవాటిని కూడా మార్చాలని కోరారు. వేలేరు గ్రామంలో 1400 పైగా ఇంటి సర్వీసులు, 350కు పైగా బోర్ సర్వీస్లు ఉన్నాయి. కేవలం ఒక్క లైన్మెన్ ఉండటం వల్ల చాలా ఇబ్బంది పరిస్థితులు రైతాంగం ఎదుర్కొంటున్నారు. ఏదైనా సరే ఒక విద్యుత్ సమస్య అంతరాయం ఏర్పడినప్పుడు ఒక వ్యక్తి వలన ఇబ్బందులు పడుతున్నారు.కాబట్టి మరొక వ్యక్తిని అతి త్వరగా ఇక్కడ ఉన్న పోస్టును ఫిల్ చేసి ఏర్పాటు చేయమని డిఇ, టెక్నికల్ అండ్ కన్స్ట్రక్షన్ వారి ద్వారా ఎస్ ఈ మచిలీపట్నం, డి ఇ, గుడివాడ వారికి ఈ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. అధికారుల ఆదేశాల ప్రకారం, నేను ఇక్కడికి రావటం జరిగింది. ఈ ప్రాంతం ఎప్పటినుంచో నాకు పరిచయం ఉంది మరియు యంత్రాంగం బాగా పని చేస్తుందని, మీరు అడిగినటువంటి సమస్యలు అన్నీ కూడా గ్రామానికి మరియు రైతులకు చాలా ముఖ్యమైనవి, ఆర్ డి ఎస్ ఎస్ స్కీములో అవసరమైనటువంటి అన్ని కూడా ఏర్పాటు చేస్తామని, మీరు అడిగినటువంటి సమస్యలు కూడా వారం రోజుల్లో ఎస్ఇ దృష్టిలో పెట్టి వారితో మీటింగ్ ఏర్పాటు చేసి పరిష్కారం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కన్వీనర్ ఆవిర్నేని భవాని శంకర్, పార్టీ అధ్యక్ష కార్యదర్శులు కాజా సురేష్, అంగడాల సీతారామయ్య, గ్రామ పెద్దలు నందిగం రామకృష్ణ, ఆవిర్నేని లక్ష్మణరావు, పాతూరి కొండలరావు, గోళ్ళ శివ నాగమల్లేశ్వరరావు, దండమూడి నాగేశ్వరావు, దొనవల్లి వంశీ, వీర్ల రంగారావు, పోలగాని వెంకటేశ్వరరావు, ఆవిర్నేని శ్రీమన్నారాయణ, వెలగ కృష్ణమోహన్, గ్రామస్తులు మరియు రైతులు పాల్గొన్నారు.

# బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను నివారించాలి : సిడిపిఓ సిహెచ్ ఇందిర






**పోడూరు, అక్టోబర్ 10 మనం న్యూస్ :** బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను,అనార్థాలను నివారించి వారి హక్కులను తెలియజేసేందుకు ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రకటించిందని సిడిపిఓ సిహెచ్ ఇందిరా అన్నారు. పాలకొల్లు ప్రాజెక్టు పోడూరు ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ సిహెచ్ ఇందిరా ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ సిహెచ్ ఇందిరా మాట్లాడుతూ జాతీయ బాలికా దినోత్సవం 2008లో మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయడం జరిగిందని, అప్పటి నుంచి ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా భారతదేశంలో అంతటా ఒక సాధారణ వార్షిక దీంతో ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని అన్నారు. అలాగే లింగ అసమానత విద్యా పరిమితులు పాఠశాల డ్రాప్ అవుట్లు ఆరోగ్య సంరక్షణ బాల్యవివాహాలు లింగ ఆధారిత హింసతో పోరాడుతున్న సమాజంలో ముఖ్యంగా బాలికలు ఎదుర్కొంటున్న ఏకైక సవాలను గుర్తించడం ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం అని వివరించారు.

అంతర్జాతీయ బాలిక దినోత్సవం అక్టోబర్ 11వ తారీఖున నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. అమెరికన్ పౌర హక్కుల కార్యకర్త ఎలనార్ రుజ్ వెల్ట్ 192 దేశాల సంతకం చేసిన మానవ హక్కుల ప్రకటనలో స్త్రీ, పురుష సమానత్వాన్ని ప్రతిభింభించేలా మ్యాన్ అన్న పదాన్ని పీపుల్గా మార్చిందని అన్నారు. మహిళలు ఆత్మ గౌరవం కాపాడటం కోసం పోరాటం చేసిన ఎలానార్ రోజ్ వెల్ట్ పుట్టినరోజు అయినా అక్టోబర్ 11 అంతర్జాతీయ బాలిక దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి గుర్తించడం మహిళలంతా గర్వించదగ్గ విషయం అని ఆమె కొనియాడారు.2012 అక్టోబర్ 11న తొలిసారిగా ఈ దినోత్సవము జరపడం జరిగిందని ప్రపంచవ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు విద్యా పోషణ చట్టపరమైన హక్కులువైద్య సంరక్షణ, రక్షణ, హింస, బలవంతపు బాల్య వివాహాలపై, వివక్షతపై అవగాహన కలిగించడం ఈ దినోత్సవము యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు.అంతేకాకుండా బాలికలు యువతులు వారి వారి రంగాలలో ప్రసారం, పరిశోధనలకు సంబంధించి సాధించిన అభివృద్ధిని ప్రతిబింబించేలా ఈ దినోత్సవం వేడుకలు ప్రపంచవ్యాప్తంగా జరుగుతాయని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ పి.నాగరత్నం,సెక్టార్ సూపర్వైజర్లు కె.మోహనరాణి, ఎస్.ఎన్.మల్లేశ్వరి, ఎం.ఎన్ పద్మావతి, ఎన్ మంగ, జి.హేమతులసి, పి.సత్యవేణి,తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ దంతులూరి సేవలు అభినందనీయం

**కాట్రేనికోన, అక్టోబర్ 10 మనం న్యూస్ :** ఉత్తమ సర్పంచ్ గా ఎంపికై ఇటీవల జిల్లా జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న కాట్రేనికోన మండలం గెద్దనాపల్లి గ్రామ సర్పంచ్ దంతులూరి సీతారామకృష్ణం రాజును సచివాలయ ఉద్యోగులు, గ్రామస్తులు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోడి వెంకట్రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ ఆయన గ్రామానికి చేసిన సేవలు అభినందనీయమని, ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దాట్ల పవన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అవినాష్, మండల సర్పంచ్ ల సమాఖ్య



అధ్యక్షుడు గంటి వెంకట సుధాకర్, ఆకాశం శ్రీనివాస్, చెయ్యేరు గ్రామ సర్పంచ్ చెల్లి సురేష్, ఉప్పూడి గ్రామ సర్పంచ్ రంబాల రమేష్, కముజు లక్ష్మీరమణారావు, కుండలేశ్వరం సర్పంచ్ జి.సుబ్బలక్ష్మి సత్యనారాయణ, నడవపల్లి సర్పంచ్ దొమ్మేటి పల్లవి వెంకట్రావు, వెంట్రు సుధీర్, పిఎస్ఎన్ రాజు,విత్తనాల వెంకటరమణ, విత్తనాల బుజ్జి, గిడ్డి నాగరాజు, కె.వి సత్యనారాయణ, ఉప సర్పంచ్ పట్టా లక్ష్మణ్, బిజెపి నాయకులు గ్రంధి నానాజీ, రంగరాజు, బండారు ఏసు, వనచర్ల నాగేశ్వరరావు, రాంబాబు, జి.సత్తిబాబు, పంచాయతీ కార్యదర్శి ఎంటివి వర్మ, పలువురు అధికారులు, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్యం గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం-డాక్టర్ మానస




**గాంధీనగర్, అక్టోబర్ 10 మనం న్యూస్ :** ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాల సందర్భముగా ప్రతి సంవత్సరం అక్టోబరు 4 నుండి 10వ తేదీ వరకు ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్నారని మానస సైకియాట్రిక్ నర్సింగ్ హోమ్ డాక్టర్ కాజ మానస తెలిపారు.ఈ సందర్భంగా గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అక్టోబరు 10వ తేదీన ప్రపంచ మానసిక ఆరోగ్య దినముగా ప్రపంచవ్యాప్తముగా పరిగణించబడుతుందని తెలిపారు.ఈ వారం రోజులలో ప్రపంచ వ్యాప్తంగా మానసిక వైద్యులు, ఈ రంగానికి చెందిన ఇతరులు మానసిక ఆరోగ్యం గురించి అవగాహన కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు వివిధ రంగాలలోని వ్యక్తులను ఉపన్యాసముల ద్వారా, రచనల ద్వారా, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రజలకు చేరటం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ మెంటల్ హెల్త్ (డబ్ల్యూ.ఎఫ్.ఎం.హెచ్) ఇచ్చిన నినాదము."కార్యాలయములో మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత యివ్వాల్సిన సమయము ఇది" అని చెప్పారు.సహజముగా పని స్థలములో మానసిక ఆరోగ్య సమస్యలు:– స్ట్రెస్, యాంగ్జైటీ, డిప్రెషన్, డ్రగ్స్, మద్యపానము, డిజిటల్ ఎడిక్షన్స్, ఆత్మహత్యలు యివన్నీ వ్యక్తియొక్క పనితనము, స్కిల్స్ ని దెబ్బ తీస్తాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 1 ట్రిలియన్ యు.ఎస్. డాలర్స్ యాంగ్జైటీ, డిప్రెషన్ల వలన నష్టపోతున్నామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 12 బిలియన్ పని దినాలు కోల్పోతున్నామన్నారు.

# దుర్గాదేవిగా పార్వతీ అమ్మవారు

**పాలకొల్లు, అక్టోబర్ 10, మనం ప్రతినిధి :** స్థానిక శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయంలో పార్వతి అమ్మవారిని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం దుర్గాదేవిగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఈవో ఎం శ్రీనివాసరావు కల్పించారు.









